క్లుప్తంగా

రేపు స్టీల్‌క్లబ్‌లో 'ఆడవాళ్లు మీకు జోహార్లు'

ఉక్కునగరం: స్థానిక సెక్టార్–1 స్టీల్‌క్లబ్‌లో సోమవారం 'ఆడవాళ్లు మీకు జోహార్లు' కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్టీల్‌క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి రవికుమార్ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆ రోజు ఉదయం 9.30 నుంచి 11.30 వరకు, సాయంత్రం 1.30 నుంచి 3 గంటల వరకు పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 90529 87648ను సంప్రదించాలని తెలిపారు.

ఎన్‌ఎస్‌ఐసీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న రత్న ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత అనార్‌బాబు

అక్కిరెడ్డిపాలెం: ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ప్రభుత్వం కల్పిస్తున్న అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రత్న ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత ఈరుపుగంటి అనార్‌బాబు అన్నారు. శనివారం ఆటోనగర్ ఎఫ్–బ్లాక్‌లో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌ఎస్‌ఐసీ) ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఐసీ నూతన ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్స్ వారి కంపెనీల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించారు. రత్న ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఐసీ ఇన్‌చార్జ్ కమలేశ్వరి ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్స్ సలహాలు అందజేశారు.

దానప్పతల్లికి ప్రత్యేక పూజలు



దానప్పతల్లి పూజలు చేస్తున్న భక్తులు

కూర్మన్నపాలెం : దానప్పతల్లి ఉత్సవంలో భాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వడ్లపూడి దుర్గవానిపాలెంలో వేంచేసిన దానప్పతల్లికి పరిసర ప్రాంతాల ప్రజలు హాజరై భక్తి శ్రద్ధలతో పూజలు గావించారు. కార్యక్రమంలో డి.దానప్పలు, బి. గోవింద్‌రాజులు, ఆనంద్, సూరిబాబు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ



స్టీల్‌ప్లాంట్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు, నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ బీఎంఎస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విభాగాధిపతి సైబాల్ సేన్, జోనల్ హెచ్‌ఆర్ మనోజలు పాల్గొని మహిళలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గురప్పరెడ్డి, మద్దాల పెంటారావు, ఎస్. రాజేశ్వరి, ఎం. అప్పలనాయుడు, వై. లోకేశ్వరరావు, పి. జగన్నాథం, రాజబాబు, లక్ష్మీ లావణ్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న డీఆర్‌ఎం లలిత్‌బోరా



డీఆర్‌ఎమ్ లలిత్‌బోరాకి ప్రసాదం అందజేస్తున్న సూర్యనారాయణ

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని వాల్తేరు డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్‌బోరా దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయన పేరిట అంతరాలయంలో అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రోటోకాల్ సూపరింటెండెంట్ సూర్యనారాయణ ఆయనకు ప్రసాదం, శేషవస్త్రాన్ని అందజేశారు.

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రమేష్‌కుమార్ కూడా..

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎస్.రమేష్‌కుమార్ దర్శించుకున్నారు.

మట్టికుండలు గట్టిమేలు



అమ్మకానికి సిద్ధం చేసిన కూజాలు



కుండలు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

మట్టి కుండలో నీరు శ్రేష్టం

ఊపందుకున్న విక్రయాలు

పెదగంట్యాడ: భానుడు భగ్గుమంటున్నాడు.. మండే ఎండలతో ప్రతాపం చూపిస్తున్నాడు..ఎండలు తరుముకొస్తున్న తరుణంలో వేసవి తాపం కారణంగా ఉపశమనం కోసం చల్లని తాగునీటి కోసం జనం తహతహలాడుతున్నారు. పేదోడి ఫ్రిజ్‌గా మట్టి కుండలకు డిమాండ్ ఉంది. అయితే చాలా మంది ప్రకృతి ప్రేమికులు కూడా ఫ్రిజ్‌లో నీరు కంటే మట్టి కుండలో నీటినే తాగుతున్నారు. ఇది ఆరోగ్యానికి కూడా మంచిది కావడంతో కుండలకు గిరాకీ పెరిగింది.

ఎండల తీవ్రత ఒక్కసారిగా పెరగడంతో మార్కెట్లో మట్టి కుండలకు గిరాకీ పెరిగింది. నుడుపూరు కుమ్మరివీధిలో, వంటిల్లు జంక్షన్ వద్ద మెయిన్ రోడ్డు, గాజువాక మార్కెట్‌లో, పెదగంట్యాడ మార్కెట్లో తదితర ప్రాంతాల్లో మట్టి కుండల అమ్మకాలు జోరందుకున్నాయి. ఎండలు రోజు రోజుకూ పెరగడంతో వేలాది రూపాయలు చెల్లించి రిఫ్రిజిరేట్లను కొనుగోలు చేయలేని వారు మట్టి కుండ కొనుగోలుకే మొగ్గు చూపుతున్నారు. కరెంట్‌తో నడిచే ఫ్రిడ్జిలోని నీళ్లకంటే మట్టి కుండలోని నీళ్లు మంచివని ఆరోగ్య నిపుణులు చెప్పడంతో ఇంతకాలం మట్టి కుండ వైపు చూడని వారు కూడా నేడు వీటిని కొనుగోలు చేసి వినియోగిస్తున్నారు.

రూ.150 నుంచి రూ.300 వరకూ..

ఒక్కో కుండ ధర రూ.150 రూ.300 వరకూ ధర పలుకుతున్నాయి. కూజాలైతే రూ.250 వరకూ ఉన్నాయి. ఒక్కో పరిమాణం ప్రకారం వీటి ధరలను నిర్ణయిస్తున్నారు. ఒక్కో మార్కెట్లో రోజుకు 15 నుంచి 20 వరకూ కుండలు, కూజాలు 5 నుంచి పది వరకూ అమ్ముడవుతున్నాయని అమ్మకందారులు చెబుతున్నారు.

తుమ్మపాల నుంచి మట్టిని తీసుకువచ్చి..

కుండలు, కూజాలు తయారు చేయడానికి ప్రత్యేకంగా వినియోగించే మట్టిని అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల, ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లలో దిగుమతి చేసుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ మట్టి ధర రూ.4 వేల నుంచి రూ.5వేల వరకూ ఉంటోందని చెబుతున్నారు.

ఇవీ ప్రయోజనాలు

మట్టిలో ఎన్నో మినరల్స్, సాల్ట్స్ ఉంటాయి. అలాగే అందులో ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఎనర్జీ దాగుంటుంది. ఇలాంటి మట్టితో తయారుచేసిన కుండలో నీటిని నిల్వ చేయడం వల్ల ఈ గుణాలన్నీ ఆ నీటిలోకి చేరతాయి. ఈ నీటిని తాగడం వల్ల వేసవిలో మనం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతాం. వేసవిలో ఎక్కువగా ఉబ్బందిపెట్టేది డీహైడ్రేషన్ సమస్య. మట్టి కుండలో నీరు తాగితే.. శరీరం డీహైడ్రేట్ కాకుండా జాగ్రత్తపడచ్చు. కుండలో నీటిని తాగితే శరీరంలోని గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచి వడదెబ్బ నుంచి మనల్ని కాపాడతాయి.

వేసవిలో కొంతమందిలో జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే ఆ సమస్య నుంచి బయటపడాలంటే మట్టి కుండలో నిల్వ చేసిన నీళ్లు తాగడం శ్రేష్టం అంటున్నారు నిపుణులు. ఇందుకు మట్టిలో ఉండే ఖనిజలవణాలే కారణం. అవి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తాయి.

పెళ్లిళ్లకు ప్రత్యేకంగా..

పెళ్లిళ్లలో వినియోగించే అలివేణి కుండలను ప్రత్యేకంగా రూపుదిద్దుతున్నారు. వాటికి రంగులేసి, డిజైన్లు చేసి రూపుదిద్దుతున్నారు. అయితే వీటిని ఆర్డర్ల మేరకు తయారు చేస్తున్నామని చెబుతున్నారు.

నెలకు రూ.10 వేల నుంచి రూ.15వేల ఆదాయం

వేసవిలో కుండలు, కూజాలకు డిమాండ్ ఉంటుందని, అయితే వీటి అమ్మకాల ద్వారా ప్రతి నెలా రూ.10వేల నుంచి రూ.15వేల వరకూ ఆదాయం సమకూరుతోందని తయారీదారులు చెబుతున్నారు.



కుండలు తయారు చేస్తున్న దృశ్యం

40 ఏళ్లుగా ఇదే వృత్తిలో..

40 సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతున్నాను. కుండలు, కూజాలతో పాటు మొక్కలు వేసుకునే కుండీలను తయారు చేస్తున్నాను. ఖర్చులు పెరిగిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. మాలాంటి వారిని ఆదుకునేవారే కరువయ్యారు. మా కష్టానికి తగిన ప్రతిఫలం రావడం లేదు. అయినా వృత్తిని నమ్ముకుని బతుకీడుస్తున్నాం.

–వెంకయ్య, నడుపూరు

ఆరోగ్యానికి మంచిది



మట్టి కుండల్లోని నీటిని తాగడం ఆరోగ్యానికి మంచిది. మట్టితో తయారు చేసిన కుండల్లో సూక్ష్మ రంధ్రాలు ఉంటాయి. వీటి కారణంగా ఆక్సిజన్ పాసవుతుంది. బ్యాక్టీరియా ఉంటే నశించిపోతుంది. రిఫ్రిజిరేటర్ కంటే మట్టి కుండలే మేలు. పూర్వం కూడా మట్టి పాత్రలు, కుండలనే వినియోగించేవారు. మళ్లీ ప్రజలు మట్టి కుండలకు ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామం.

–డాక్టర్ హేమలత, వైద్యాధికారి, గంగవరం యూపీహెచ్‌సీ..

ప్రతి వేసవిలో కుండ నీరే



ఇంట్లో ఫ్రిజ్ ఉన్నా వేసవిలో కొత్త కుండ కొనుగోలు చేసి వాడుతుంటాం.. గత పదేళ్లుగా కుండలో నీటినే తాగుతున్నాం. దాహం తీరడమే కాకుండా ఎటువంటి రోగాలు దరిచేరవు..

–చెల్లిబోయిన నాయుడు, నడుపూరు

నేటి నుంచి ఏకాదశి వార్షికోత్సవాలు



పూజలందుకుంటున్న సాయిబాబా

పెదగంట్యాడ: సమతానగర్ షిర్డీ సాయి శాంతి ధామంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ఏకాదశి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు రోజూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సత్యంబాబు, ప్రతినిధి రవిశేఖర్‌లు తెలిపారు.

దాడికి పాల్పడిన ఐదుగురిపై కేసు

కూర్మన్నపాలెం: ఒక ఇంటిపై దౌర్జన్యానికి దిగిన ఐదుగురుపై దువ్వాడ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్ఐ డి.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ప్రకారం అగనంపూడిలోని అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న గొడబ రామారావు ఇంటిపై గాజువాక చెందిన ఎస్.వెంకటలక్ష్మి, ఎస్.రాధాకృష్ణ, సురేష్ కుమార్, పల్లా కిషోర్, పల్లా కార్తీక్ దాడికి పాల్పడ్డారని తెలిపారు. రామారావు ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

47 మందికి జరిమానా

కూర్మన్నపాలెం: మద్యం సేవించి వాహనాలు నడిపిన 47 మందికి న్యాయం స్థానం రూ.4.70 లక్షలు జరిమానా విధించింది. దువ్వాడ ట్రాఫిక్ పోలీసులు వివరాలు మేరకు స్టీల్‌ప్లాంట్, దువ్వాడ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 47 మంది పట్టుబడ్డారని తెలిపారు. వారిని శనివారం ప్రత్యేక న్యాయమూర్తి ముందు ప్రవేశ పెట్టగా రూ.4.70 లక్షల జరిమానా విధించారని పోలీసులు తెలిపారు.

నేడు గాజువాకలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ సీఐటీయూ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేయనున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ తొలగింపునకు నిరసనగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాతగాజువాక జంక్షన్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గోవాలని కార్మిక సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి. శ్రీనివాస్, నమ్మి రమణలు కోరారు.

పిల్లలతో క్రమం తప్పకుండా సంభాషించాలి



పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి ఆనందినిని సత్కరిస్తున్న విప్స్ కమిటీ



వేడుకలకు హాజరైన అతిథులు, మహిళా ఉద్యోగులు

ఉక్కునగరం: పిల్లల భద్రత, శ్రేయస్సు కోసం వారితో క్రమం తప్పకుండా సంభాషించాలని లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం కింద నేరాల విచారణ (పోక్సో) కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి జి. ఆనంది అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్టీల్‌ప్లాంట్ వుమన్ ఇన్ పబ్లిక్ సెక్టార్ (విప్స్) ఆధ్వర్యంలో ఉక్కు ఎల్‌డీసీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యవక్తగా ప్రసంగించారు. పిల్లలు ఆరోగ్యకరమైన పౌరులుగా మారేలా తల్లిదండ్రులు పిల్లలను పెంచడంలో శ్రద్ధ వహించాలన్నారు. పోక్సో చట్టం, జువైనల్ జట్టం, పిల్లలపై లైంగిక వేధింపులు, ఇతర సంబంధిత సమస్యల నుంచి రక్షించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విప్స్ కమిటీ న్యాయమూర్తి ఆనందిను ఘనంగా సత్కరించారు. విప్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.శేషమ్మ ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్న మహిళల కోసం, గృహిణుల సంక్షేమం కోసం విప్స్ నిర్వహిస్తున్న కార్యకలాపాలను వివరించారు. విప్స్ అధ్యక్షులు ఎస్. భాను, రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ జి. జయదేవి, బాలల సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ ఎం.ఆర్.ఎల్. రాధా, సౌత్ ఏసీపీ టి. త్రినాథ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గాజువాకలో..

గాజువాక : స్థానిక చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగంట్యాడ పీహెచ్‌సీ వైద్యాధికారిణి పి.హేమలతను అధ్యాపకులు, విద్యార్థినులు సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.చంద్ర మహాలక్ష్మి పాల్గొన్నారు.



డాక్టర్ హేమలతను సత్కరిస్తున్న అధ్యాపకులు



మహిళలను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

- భాస్కర్ విద్యానికేతన్‌లో అమ్మకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లులకు పాదాభి వందనం చేశారు. అనంతరం ఉపాధ్యాయినులను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.
- వివిధ రంగాల్లో ప్రతిభ ప్రదర్శించిన మహిళలను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఆ పార్టీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు కట్టా పద్మ, యువశ్రీ, భువనేశ్వరి, శంకరరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో..



కేక్ కట్ చేస్తున్న సీఐ మల్లేశ్వరరావు

కూర్మన్నపాలెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని దువ్వాడ పోలీస్‌స్టేషన్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కె.మల్లేశ్వరరావు కేక్ కట్ చేసి మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. రైటర్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు దిబ్బపాలెం పాఠశాల ఆవరణలో దేవర శ్రీను స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను గాజువాకకు చెందిన యువజన సంఘం నాయకులు పల్లా కార్తీక్ ప్రారంభించారు. తరువాత ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే శ్రీను చిన్నవయసులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాధాకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీల్లో 47 జట్లు పాల్గొనున్నాయని నిర్వాహకులు చెప్పారు. స్థానిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు స్థానికంగా ఉన్నా సరైన మైదానం లేకపోవడంవల్ల వారిలో క్రీడా ప్రతిభకు గుర్తింపు ఉండడం లేదన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు యలమంచిలి రమేష్, చట్టి నర్సింగరావు, నాయకులు ఇల్లపు ప్రసాద్, దుల్ల రామునాయుడు, గవర సోమశేఖర్, మువ్వల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న పల్లా కార్తీక్

మహిళలకు నీరాజనం

- నందడిగా మహిళా దినోత్సవం
- కేక్ కట్ చేసి సంబరాలు
- పలువురు మహిళలకు సత్కారం



సేవా సంఘం సభ్యులకు చెక్కును అందజేస్తున్న సంద్రాన నిహారిక



మాట్లాడుతున్న సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ శ్రీనివాసరావు



మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న పోస్ట్ మాస్టర్ సూర్యనారాయణ

అగనంపూడి: మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తుండడం అభినందనీయమని పరవాడ మండల విద్యాశాఖాధికారులు దివాకరరావు, గొంతిన సాయి శైలజ అన్నారు. పరవాడ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయ సంఘాల నేతృత్వంలో మహిళా దినోత్సవాన్ని లంకెలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధీర, వీర మహిళల చిత్రపటాలతో ఉపాధ్యాయులు ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం మండల విద్యాశాఖాధికారి శైలజ, కార్యాలయ సిబ్బంది, సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎస్‌వీఆర్.మూర్తి, కోవెల రవి, డి.శ్రీనివాసరావు, జకీర్ ఆలీ, చిన్నమ్మడు, హలీమా ఖానా, జానకి పాల్గొన్నారు.

విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాలలో...

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే తగిన ప్రోత్సాహం అవసరమని దిశ పోలీస్‌స్టేషన్ ఏసీపీ పి.పెంటారావు అన్నారు. దువ్వాడ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పింక్‌సఖి కార్యక్రమం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. దిశ సీఐ జి.మల్లేశ్వరి, డాక్టర్ రాధికా, కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూధనరావు, డీన్లు బి.సతీష్, డాక్టర్ మృదులాదేవి పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో...

మహిళలను గౌరవించే చోటనే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ముంబాయికి చెందిన బ్రహ్మకుమారీస్ సంస్థ ఇన్‌చార్జ్, రాజయోగి, బికె గణేష్ భాయిజీ అన్నారు. అగనంపూడి దివ్యజ్యోతి భవనంలో వివిధ రంగాల్లో రాణించే, సీనియర్ మహిళలను సత్కరించింది. కార్యక్రమంలో మెట్రో ఫార్మ హెడ్ జె.శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి ఫార్మా కంపెనీల ప్రతినిధులు వై.శ్రీనివాసరావు, నాగరాజు, బ్రహ్మకుమారీస్ జిల్లా కోఆర్డినేటర్ బీకే సోమేశ్వరి అక్కయ్య, 104 బ్రహ్మకుమారీస్ సంస్థల ప్రతినిధులు, రిటైర్డ్ హైస్కూల్ హెచ్‌ఎం బొండా అప్పారావు, అగనంపూడి సంస్థ ఇన్‌చార్జ్ బికె రామకోటి పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో..

79వ వార్డు పాత అగనంపూడి మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త రాణిని సత్కరించారు. బొబ్బరమాంబ సేవా సమితి అధ్యక్షురాలు చిత్తా జానకీదేవి, ప్రతినిధులు తలారి లలిత, శోభారాణి, లలిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గణ్లవానిపాలెంలోని జూబిలీహిల్స్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవానీ కేక్ కట్ చేశారు. అనంతరం సీనియర్ మహిళామణులను సత్కరించారు.

మహిళా సేవా సంఘానికి ఆర్థిక సాయం

అక్కిరెడ్డిపాలెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో నవ్యాంధ్ర మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం 69వ వార్డు నాతయ్యపాలెంకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గోపిశెట్టి ఆదినారాయణ మహిళా సేవా సంఘం నిర్వహణ నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం చెక్కును ఆయన కుమార్తె సంద్రాన నిహారిక చేతుల మీదుగా మహిళా సేవా సంఘం ప్రతినిధులకు అందజేశారు.

మహిళా శక్తులుగా మారాలి

అక్కిరెడ్డిపాలెం: మహిళలు మహిళా శక్తులుగా మారాలని సౌత్ సబ్ డివిజన్ క్రైం సీఐ పి.శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో నవ్యాంధ్ర మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయవాది వేదమణి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు అగ్రస్థానంలో దూసుకుపోతున్నారన్నారు.

వాడవాడలా మహిళా దినోత్సవం

- విశాఖ డెయిరీ వద్ద మహిళా కార్మికులు వేడుకలు నిర్వహించారు. విశాఖ జిల్లా గ్రామిక మహిళా కన్వీనర్ పి.మణి తదితరులు పాల్గొన్నారు.
- శీలానగర్ వేంకటేశ్వరకాలనీలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

పెదగంట్యాడ : నియోజకవర్గంలో మహిళాదినోత్సవానికి ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడ పోస్టాఫీసులో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సిబ్బందిని పోస్టుమాస్టర్ సత్యనారాయణ సత్కరించారు. కార్యక్రమంలో పి.ఉమామహేశ్వరరావు, సమ్మిడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

- వరల్డ్ వైడ్ కన్జూమర్ రైట్స్ ఆధ్వర్యంలో సమాజ సేవకురాలు బెల్లాల శశికళను సత్కరించారు. కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ రామానుజ స్వామి, బెల్లాల పెంటబాబు, మార్టిన్ పెరరా, బచ్చు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.
- పెన్ స్కూల్ ఆధ్వర్యంలో దయాల్‌నగర్‌లో పాఠశాల ఎండీ అనిత పెరెరా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు మహిళలను సత్కరించారు.
- పత్రీజీ పిరమిడ్ స్పిరిట్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మీసాల శివ గణేశ్వరరావు అధ్యక్షతన పెదగంట్యాడ కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్‌లో కోలాటం, చిన్నారుల నృత్య ప్రదర్శన నిర్వహించారు.అనంతరం పలువురు మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయ్, డాక్టర్ హేమలత, డాక్టర్ రమా పాల్గొన్నారు.



ర్యాలీలో అవగాహన కల్పిస్తున్న అనిత పెరెరా



పరవాడ ఎంఈవో శైలజను సత్కరిస్తున్న దివాకర్‌రావు, ఉపాధ్యాయ సంఘాల నేతలు



మాట్లాడుతున్న ఏసీపీ పెంటారావు



మహిళా దినోత్సవంలో సందడి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది



వివిధ రంగాల్లో రాణించిన నారీమణుల చిత్రపటాలతో పరవాడ మండల ఉపాధ్యాయులు



మహిళలను సత్కరిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు



శశికళను సత్కరిస్తున్న కన్జూమర్ రైట్స్ ఫౌండర్ రామానుజ స్వామి



మహిళలను సత్కరిస్తున్న శివగణేశ్వరావు తదితరులు